సమావేశంలో వినతిపత్రం స్వీకరిస్తున్న అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి

పదేండ్లు గడిచినా తెలంగాణ కార్మికులపై వివక్షేనా?

బంజారాహిల్స్, డిసెంబర్ 28: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్లు గడిచినా తెలంగాణ ప్రాంతానికి చెందిన సినీ కార్మికుల పట్ల పరిశ్రమలో వివక్ష కొనసాగుతూనే ఉండటం తీవ్ర అభ్యంతరకరమని తెలంగాణ ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నం.2లోని ఫెడరేషన్ సమావేశంలో కరుణాకర్‌రెడ్డి శనివారం మాట్లాడారు. సినీ పరిశ్రమలోని 24 విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంతోనే తీరుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. అయితే, పదేళ్లు గడుస్తున్నా ఇంకా చిత్రపరిశ్రమలో ఉన్న సుమారు నాలుగు వేల మంది తెలంగాణ కార్మికులకు అన్యాయం జరుగుతోందని, ఇదే విషయాన్ని సినీ పెద్దల దృష్టికి తీసుకువెళ్లినా స్పందన కనిపించడం లేదన్నారు. తెలంగాణకు చెందిన నిర్మాత దిల్ రాజుకు ఎఫ్‌డీసీ పదవి రావడం సంతోషంగా ఉందని, త్వరలోనే తెలంగాణ కార్మికుల సమస్యలను ఎఫ్‌డీసీ చైర్మన్‌తో పాటు సినిమాటోగ్రఫీ మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి వివరిస్తామన్నారు. సమావేశంలో 24 క్రాఫ్ట్స్‌కు చెందిన యూనియన్ నేతలు పాల్గొన్నారు.

ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 28: ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్-డే), ఎంబీఏ 'టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్, ఎంబీఏ (ఈవినింగ్) ఐదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 4లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే..

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో 39 వేల దరఖాస్తులు.. 2 వేల ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి : డీసీ

జూబ్లీహిల్స్, డిసెంబర్ 28 : యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముమ్మరంగా చేపడుతున్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సొంతిళ్లు లేని వారినుంచి దరఖాస్తులు స్వీకరించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా యూసుఫ్‌గూడ సర్కిల్‌లో వేలాదిమంది ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు చేసుకున్నారు. ఆయా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. జీహెచ్ఎంసీ 19వ సర్కిల్‌లో 39 వేల మంది ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తులు చేసుకున్నారని డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా తెలిపారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ సిబ్బంది సర్కిల్‌లోని యూసుఫ్‌గూడ, వెంగళరావునగర్, రహ్మత్‌నగర్, ఎర్రగడ్డ, బోరబండ డివిజన్‌లలో దరఖాస్తుదారుల ఇంటికి వెళ్లి పరిశీలన జరుపుతున్నారు. ఇంటివద్ద దరఖాస్తుదారుల ఫొటోలు తీసుకుని వివరాలు నమోదు చేస్తున్నారు. యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఇప్పటి వరకు 2 వేల ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్లు డీసీ తెలిపారు.

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న సిబ్బంది

వాయిదాపడిన ఎంఫార్మసీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 28: ఓయూ పరిధిలో వాయిదా పడిన ఎంఫార్మసీ పరీక్ష తేదీని ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి చెందిన నేపథ్యంలో ఈనెల 27న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆ రోజు జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదా వేశారు. ఈ పరీక్షను తిరిగి ఈనెల 31న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష సమయం, పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

2న తెలుగుతల్లి వార్షికోత్సవ మహోత్సవాలు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉమా మహేశ్వర రావు, సుధాకర్ రావు, డాక్టర్ శ్రీనివాసులు, సాయి రంగారావు, రమణి

ఖైరతాబాద్, డిసెంబర్ 28 : మాల తెలుగు తల్లి ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వచ్చే నెల 2న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో తెలుగుతల్లి వార్షికోత్సవ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు ఉమా మహేశ్వర రావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్వాహకులు టి. సుధాకర్ రావు, డాక్టర్ పాపిశెట్టి శ్రీనివాసులు, సాయి రంగారావు, ఎస్. రమణితో కలిసి మహోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ , ప్రొఫెసర్ వెలదండ నిత్యానంద రావు హాజరవుతున్నారని తెలిపారు.

డా. పన్యాల మహేందర్‌రెడ్డికి ఐఎంఏ పురస్కారం

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ చేతులమీదుగా ఐఎంఏ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకుంటున్న డా. మహేందర్‌రెడ్డి

బంజారాహిల్స్, డిసెంబర్ 28: నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డా.పన్యాల మహేందర్‌రెడ్డికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ చేతులమీదుగా అందజేశారు. శనివారం జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.మహేందర్‌రెడ్డి అవార్డు వివరాలను వెల్లడించారు. నగరంలో నిర్వహించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ సదస్సులో భాగంగా వైద్యరంగంలో విశేష సేవలు అందించిన తనకు అవార్డు లభించిందన్నారు. తాను గతంలో ఐఎంఏలో కీలకపదవులు నిర్వహించిన సమయంలో వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రైవేట్ సెక్టార్‌లోని హాస్పిటల్స్, వైద్యుల సమస్యలు జాతీయ స్థాయి నేతల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేశానన్నారు. తాను చేసిన సేవలకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ లభించడం సంతోషంగా ఉందన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్, డిసెంబర్ 28: విద్యుత్ కేబుళ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మల కత్తిరింపుతోపాటు ఇతర మెయింటెనెన్స్ పనుల కారణంగా ఆదివారం జూబ్లీహిల్స్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టీఎస్‌పీడీసీఎల్ బంజారాహిల్స్ సబ్ డివిజన్ ఏడీఈ గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిలింనగర్ సబ్ స్టేషన్ పరిధిలోని పరుచూరి గోపాలకృష్ణ నివాసం, బాబు మోహన్ నివాసం ఏరియా, బీవీ మోహన్‌రెడ్డి నివాసం ప్రాంతం, ఆంధ్రజ్యోతి పత్రిక కార్యాలయం సమీప ప్రాంతాల్లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12.30 వరకు కరెంట్ సరఫరా ఉండదు. ఫిలింనగర్ సాయి బాబా ఆలయం, సీవీఆర్ న్యూస్ చానెల్, మురళీమోహన్ నివాసం, తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు.

చిన్ననాటి నుంచే విద్య, క్రీడలపై ఆసక్తి కల్పించాలి

హైదరాబాద్ స్కాట్స్ హై స్కూల్‌లో నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో చిన్నారులు

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 28: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి కె.శంకర్‌రాథోడ్ అన్నారు. రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యం లో మండలస్థాయి క్రీడోత్సవాలను శనివారం ప్రారంభించారు. అత్తాపూర్‌లోని హైదరాబాద్ స్కాట్స్ హై స్కూల్‌లో మొదటి రోజు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ.. చిన్నారులను ఆట, పాటలతో కూడిన ప్రదర్శనల పట్ల ఆకర్షితులను చేస్తూ .. వారిలో చదువుపై ఆసక్తి కలిగించేలా ప్రోత్సహించాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలు ఉమ్మడిగా కలిసి మండలస్థాయి క్రీడా పోటీలను నిర్వహించ డం అభినందనీయమన్నారు. యాంత్రికంగా మారిన మనిషి జీవితంలో సెల్‌ఫోన్, టీవీలు భాగంగా మారిపోయాయని.. ఆ ఫలితం విద్యార్థులపై చేడు ప్రభావాలను చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. చిన్నారులను ఎంతగారాబం చేసినా సెల్‌ఫోన్‌లు మాత్రం ఇవ్వద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య సంఘం అధ్యక్షు డు ఎం.ప్రభాకర్‌చారి, ప్రధాన కార్యదర్శి జి.శ్రావణ్‌కుమార్, కోశాధికారి ఎస్ఆర్ రజినీకాంత్, క్రీడా, సంస్కృతిక కార్యదర్శులు వేణుగోపాల్, బోయ లక్ష్మణ్, డాక్టర్ సంజీవ, యాదగిరి, రాంబాబు, జగన్నాథం పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపికైన కల్యాణి

హిమాయత్‌నగర్, డిసెంబర్ 28: న్యూఢిల్లీలో 2025 జనవరి 26న జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు నారాయణగూడలోని బాబుజగ్జీవన్‌రాం ప్రభు త్వ డిగ్రీ కాలేజీకి చెందిన కె.కల్యాణి ఎంపికైనట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న ఆమె.. గత మూడు నెలల నుంచి సికింద్రాబాద్‌లో నిర్వహించిన భిన్న క్యాంప్‌లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. తమ కాలేజీ విద్యార్థిని కల్యాణి పరేడ్‌కు ఎంపికకావడం గర్వకారణమని విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ రామలక్ష్మి, సత్యనారాయణరెడ్డి, రాపోలు శ్రీనివాస్, ఎన్‌సీసీ అధికారి మనోజ్‌కుమార్ అన్నారు.

రతన్ టాటా స్మారక అవార్డుల బహుకరణ

భారతీయ పారిశ్రామిక దిగ్గజం దివంగత రతన్ టాటా జయంతి సందర్భంగా రతన్ టాటా స్మారక అవార్డు ప్రదానోత్సవం శనివారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈఫిల్ లైఫ్ ఆర్ట్స్ క్రాఫ్ట్స్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు కలవకొలను శివరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్య, వైద్యం, సామాజిక, వాణిజ్య, పాత్రికేయ, తదితర రంగాల్లో సేవలందిస్తున్న వారికి సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. – ఖైరతాబాద్, డిసెంబర్ 28

అసఫ్‌జాహీ పాలన ఆధునికతకు పునాది

నిజాం వారసుడు రౌనక్ యార్ ఖాన్

ఖైరతాబాద్, డిసెంబర్ 28 : అసఫ్ జాహీ పాలన ఆధునికతకు పునాదిలా నిలుస్తుందని నిజాం వారసులు రౌనక్ యార్ ఖాన్ అభిప్రాయపడ్డారు. 'ది నిజాం ఎరా' 300 సంవత్సరాల వారసత్వం' అనే అంశంపై సోమాజిగూడలోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి)లో జరిగిన సదస్సును ముఖ్య అతిథిగా హాజరైన రౌనక్ యార్ ఖాన్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీతో కలిసి ప్రారంభించారు.

రౌనక్ యార్ ఖాన్ మాట్లాడుతూ.. అసఫ్ జాహీ అంటే రాజవంశమే గుర్తుకు వస్తుందని, అయితే ఆ కాలంలో జరిగిన సంస్కరణలు వెలకట్టలేనివని, నాడు వేసిన పునాది నేటి అభివృద్ధికి తార్కాణంగా నిలుస్తాయన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

కాటేదాన్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజను శనివారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి.. 18 మెట్లపై కర్పూర హారతి వెలిగించారు. భజన మండలి ఆధ్వర్యంలో ఆలపించిన భక్తిగీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ మహాపడిపూజలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి , నర్సిరెడ్డి గురుస్వామి, వెంకటేశ్ గురుస్వామి, రమేశ్ గురుస్వామి, కొండల్ గురుస్వామి, రవికుమార్ గురుస్వామి, సేవా సమితి, సన్నిధానం స్వాములు, భక్తులు పాల్గొన్నారు. – మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 28

శనైశ్వరస్వామి ఆలయంలో పూజలు



శని త్రయోదశి సందర్భంగా మండలంలోని మదన్‌పల్లి శనైశ్వరస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ శంకరరాజు ముఖియా ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన వారిలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, గణేశ్‌గుప్తా, కౌన్సిలర్ మేకల వెంకటేశ్, చంద్రారెడ్డి, వెంకటేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, భిక్షపతి, శ్రీకాంత్‌గౌడ్, రాంనాథ్‌ముదిరాజ్, జుర్కి రమేశ్, శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు భక్తులు పాల్గొన్నారు. – శంషాబాద్ రూరల్, డిసెంబర్ 28

జిల్లాస్థాయి క్రీడల్లో మొదటిస్థానంలో నిలిచిన హరినాథ్‌రెడ్డిని అభినందిస్తున్న కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మణికొండ, డిసెంబర్ 28: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సీఎం క్రీడా పోటీల్లో (ట్రైతలాన్) భాగంగా రంగారెడ్డి జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 6వ తరగతి విద్యార్థి హరినాథ్‌రెడ్డి రన్నింగ్ రేస్ 600, 100 మీటర్లలో, లాంగ్ జంప్‌లో జిల్లాస్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలిచాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థికి బహుమతిని ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థికి కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 30న రాష్ట్రస్థాయి పోటీల్లో హరినాథ్‌రెడ్డి పాల్గొంటున్నారని అతడికి కావాల్సిన క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుడోళ్లు శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, గంగాధర్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

నివాళి..

రహ్మత్‌నగర్ డివిజన్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో భారత మాజీ ప్రధాని, దివంగత మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, తదితరులు – జూబ్లీహిల్స్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 28: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ పేర్కొన్నారు. శనివారం సొసైటీ ఫర్ సైబర్ సొసైటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆరాంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై ప్లకార్డులు ప్రదర్శిస్తూ వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సం దర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను క్రమం తప్పకుండా పాటించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను పాటించినప్పుడే రోడ్డు ప్ర మాదాలను నివారించవచ్చునన్నారు. వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్, సీట్ బెల్టులు ధరించాలన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలను నడపవద్దు అని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నా రు. సక్రమంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వీటిని నివారించేందుకు ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్, ఆర్ఐ గణేశ్, ఏఎస్సై రామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

ఆరాంఘర్ చౌరస్తాలో ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ బాలాజీ, ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్, తదితరులు

యూట్యూబర్లపై కేసు

ఖైరతాబాద్, డిసెంబర్ 28 : యూట్యూబ్ చానెళ్లలో ఓ మతాన్ని కించపరుస్తూ ప్రసారం చేసిన నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.... నగరానికి చెందిన కరుణాకర్, ప్రవీణ్‌కుమార్‌లు తమ యూట్యూబ్ చానెళ్ల ద్వారా ఒక మతాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా సామాజిక మాధ్యమం వేదికగా ఓ వర్గాన్ని రెచ్చగొడుతూ పోలీస్ స్టేషన్‌కు తరలిరావాలంటూ పోస్టులు పెట్టారు. రఘు ముద్రి పీటర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మెట్రో రైల్లో సెల్‌ఫోన్ చోర్

వెంగళరావునగర్, డిసెంబర్ 28: మెట్రో రైల్లో ఓ ప్రయాణికుడి సెల్‌ఫోన్ చోరీకి గురైంది. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. న్యాయవాది శ్రీనివాసరావు ఈనెల 25న ఉదయం ఎల్బీనగర్‌లో మెట్రో రైలు ఎక్కి..అమీర్‌పేట్ మెట్రో స్టేషన్‌లో దిగాడు. రైలు దిగుతున్నప్పుడు గుర్తు తెలియని వ్యక్తి తోసుకుంటూ ట్రైన్ ఎక్కాడు. అనంతరం చూసుకుంటే తన మొబైల్ ఫోన్ చోరీకు గురైనట్లు గ్రహించాడు. అప్పటికే ఆ మెట్రో రైలు వెళ్లిపోయింది. అత్యవసర పనిమీద ఖమ్మం వెళ్లిపోయిన శ్రీనివాసరావు తన సోదరుడు గురవయ్య ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయించారు.

సాలిటైర్ గ్లోబల్ స్కూల్‌లో యూత్ పార్లమెంట్ సమావేశాలు

సిటీబ్యూరో, డిసెంబర్ 28(నమస్తే తెలంగాణ) : హైదరాబాద్‌కు చెందిన సాలిటైర్ గ్లోబల్ స్కూల్ ఆధ్వర్యంలో యూత్ పార్లమెంట్ నిర్వహించినట్లు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. విల్లామేరీ కాలేజీకి చెందిన రొటారాక్ట్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఈ సమావేశాలకు దేశంలోని పలు విద్యా సంస్థల నుంచి 300కు పైగా మంది విద్యార్థులు హాజరయ్యారు. అత్తాపూర్‌లోని సాలిటైర్ గ్లోబల్ స్కూల్ ప్రాంగణంలో జరిగిన యూత్ పార్లమెంట్ సమావేశాల్లో 30కిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ వంటి ఎమర్జింగ్ అంశాలపై చర్చించారు. అదేవిధంగా మాక్ తెలంగాణ అసెంబ్లీలో భాగంగా బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీ పార్టీల ప్రతినిధులుగా పలు అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా అంకుర సంస్థలకు హైదరాబాద్ రాజధానిగా మారిందని, ఇందులో ఉన్న సాధక, బాధకాలపై సుదీర్ఘంగా చర్చించారు.

పీజేఆర్‌కు ఘన నివాళి..

ఎర్రగడ్డ, డిసెంబర్ 28: మాజీ సీఎల్పీ నేత, దివంగత పి.జనార్దన్ రెడ్డి 17వ వర్ధంతిని ఆయన అభిమానులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎర్రగడ్డ, బోరబండ డివిజన్లలోని పీజేఆర్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. ఎర్రగడ్డ శాస్త్రినగర్‌లో జరిగిన వర్ధంతిలో జ్యోతిభాయ్ , దశరథ్, పి.హరికృష్ణ, వెంకటేశ్‌గౌడ్, అంజయ్య, వెంకటేశ్, శ్రీకృష్ణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే.. బోరబండ ఎస్సార్టీనగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద డివిజన్ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొట్టుశివ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతిలో లక్ష్మణ మూర్తి, రాజు, తులసీరాం, నారాయణ, నరసింహ, శంకర్, సావిత్రి, పద్మ, గఫూర్ పాల్గొన్నారు.

● జూబ్లీహిల్స్ : మాజీ సీఎల్పీ నేత, దివంగత పి.జనార్దన్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం రహ్మత్‌నగర్ డివిజన్‌లోని శ్రీరాంనగర్ సర్కిల్, ఎస్‌పీఆర్ హిల్స్‌లలోని పీజేఆర్ విగ్రహానికి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి , తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● వెంగళరావునగర్ :వెంగళరావునగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పీజేఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీజేఆర్ చిత్రపటానికి పలువురు పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి.రవిశేఖర్‌రెడ్డి , సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాది అన్వర్‌ఖాన్, హైకోర్టు న్యాయవాది లక్ష్మీకాంత్‌రావు, వెంగళరావునగర్ డివిజన్ నాయకులు సన్నీగౌడ్ రాణి, నాగరాజు, ప్రదీప్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్ : మాజీ మంత్రి, స్వర్గీయ పి.జనార్దన్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం తన నివాసంలో పీజేఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేత,మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేశ్, తదితరులు

PUBLIC NOTICE

The General Public is hereby informed that My client, Namely Mohamed Qasim S/o. Abdul Razak, aged about 57 Years, Occ: Business, R/o. H.No. 9-12-146, Ahmed Pura Colony, Nizamabad PO: Kotagalli, Dist: Nizamabad, T.S.-503001. My Client is intending to purchase House bearing Municipal No. 2-4-13/B/1, On Plot No.31 (Part) in Survey No. 18/3 & 18/4, Admeasuring 102.53 Sq. Yards, Or 85.71 Sq.Mtrs, Situated at Upperpally Village, G.H.M.C. Rajendra Nagar Circle and Mandal, Ranga reddy District, T.S. (PTI No. 1060238926) and Bounded by: North: 25' Wide Road. South: Plot No. 30, East : Ring Road. West: Plot No.32. with all it's amenities, fixtures, fittings, easements, etc. from its lawful Owner's Mr. Mohd. Zahed Khan S/o. Mohd. Iqbal Khan, aged about 50 Years, R/o. H.No. 10-4-771/210, Masab Tank, M.G. Nagar, Hyd, T.S. & Mrs. Khateeja Irfan W/o. Mohd. Ifran, aged about 36 Years, R/o. H.No. 11-4-522, Bazar Ghat, Red Hills, Hyd T.S. Sale Deed Doct No. 1054/2021.

The Schedule Property herein by entering into an Sale Deed. If anybody having any objection, claim, dispute for the above intended sale transaction, He/She/They may contact the undersigned with the Documentary Proof within 10 (Ten) Days from the date of this Publication Failing which my client will proceed to complete the Sale deed with the above Owner and thereafter No Claims/ Objections/ Disputes will be entertained. Cont: 8977128092.

SCHEDULE OF PROPERTY

All that the House bearing Municipal No. 2-4-13/B/1, On Plot No.31 (Part) in Survey